# International narcotics peddling racket busted & two drug peddlers nabbed by Rachakonda police








**LB Nagar; Media Express;** On credible information, the sleuths of Special Operations Team (SOT), Malkajgiri Zone team along with Nacharam police busted an international narcotic peddling racket and apprehended the accused Shaikh Fareed Mohammad Ali and Faizan Arun Mujaheed who are involved in clandestine supply of pseudoephedrine (a narcotic control substance) being parceled through an international courier agency from Hyderabad to Australia and New Zealand.

About Sheik Fareed Mohammad Ali (A3) Fareed was born and brought up in Pune and studied up to 10th class. His father was a petty vendor who used to sell peanut chikkis. Fareed has three siblings including two elder sisters and one elder brother. He started a petty business with his father. One of his elder sisters namely Swaleha settled in Chennai along with her husband. He visits Chennai regularly to meet his sister and bring electronic goods from Malaysia along with his brother in-law namely Basheer Ahmed, while he was doing foreign goods business, he got introduced along with his friend Faizan @ Faizal (A4) to Rasuldeen (A2) R/o. Chennai. Rasuldeen (A2) introduced both of them into the drug business. All the accused travelled to Hyderabad, Chennai and Pune several times and with the assistance of Fareed and Faizal sent drugs to Australia and New Zealand through international Courier Services.

About Faizan Arun Muzaheed @ Faizal (A4): He was born and brought up in Pune and studied up to Intermediate. He is a close friend of Fareed and knew about his foreign goods business. On the motivation of Fareed he helps to transport drugs and book parcels at international parcel companies for easy money given by Fareed. In continuation to the investigation, it is established that they have received pseudoephedrine from Raheem, a Chennai based drugs peddler. after receiving the drug they put about 200 grams each in plastic covers, hid in the inner layers of the cloth boxes along with clothes and transporting to Australia and New Zealand through courier parcel agencies viz., GVR International Courier Service, Hyderabad and Indofine Express Service, Pune by concealing the contraband in different items. They confessed that so far they have shipped (15) consignments about 70 kilos approximately of pseudoephedrine to Australia and New Zealand during the year 2022. In the above case the SOT, Rachakonda and Nacharam Police have arrested A1) Mohammad Kasim and A2) Rasuldeen and sent them to judicial custody on 11.12.2022, along with the drug weighing about 8.5 kilograms. As days passed today morning hours the A3) Sheik Fareed and A4) Faizan @ Faizal respectively came to Hyderabad planning to send the same drug to the address provided by Raheem. Meanwhile they were caught by police.

On examination of the bag, a plastic cover was found containing white powder-like substances, which weighed about 500 grams and gold weighing about 80 grams. On examination they confessed that they had come to Hyderabad to send the drug parcel to Australia and sell the gold which was smuggled from Malaysia to the localities of Pune and Hyderabad.

The above arrests were made under the direct supervision of D S Chauhan, IPS., Commissioner of Police, Rachak onda, V. Satyanarayana, IPS., Jt. Commissioner of Police, Rachakonda, D. Janaki, IPS., DCP, Malkajgiri Zone and under the guidance of R. Giridhar, IPS., DCP, SOT, Malkajgiri, Rachakonda, P. Naresh Reddy, ACP, Malkajgiri Division, T. Kiran Kumar, Inspector of Police, Nacharam, PS, by A. Ramulu, Inspector of Police, SOT, Malkajgiri Zone, Sub-Inspectors T. Vasudev, G. Raghu Ramudu, D. Srinu, Gangadhar and Police Personnel of SOT, Malkajgiri Zone and Nacharam PS of Rachakonda.

# ఫారిన్ డ్రగ్స్ పార్సిల్ గ్యాంగ్ దొరికింది

## చెన్నై నుంచి హైదరాబాద్ మీదుగా విదేశాలకు..

హైదరాబాద్, వెలుగు:
మలేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌కు డ్రగ్స్ ట్రాన్స్‌పోర్ట్ చేస్తున్న పుణే గ్యాంగ్‌ను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. వీరి నుంచి రూ.55 లక్షలు విలువ చేసే సూడో ఎఫిడ్రిన్, బంగారం స్వాధీనం చేసుకున్నారు. ఇంటర్నేషనల్ కొరియర్స్ ద్వారా డ్రగ్స్, ఎలక్ట్రానిక్ గూడ్స్, బంగారం స్మగ్లింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. ఈ గ్యాంగ్ వివరాలను రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ వెల్లడించారు. మహారాష్ట్రలోని పుణేకు చెందిన షేక్ ఫరీద్ అహ్మద్ అలీ(30) చెన్నైలోని తన బావ బషీర్ అహ్మద్‌తో కలిసి ఎలక్ట్రానిక్ వస్తువుల బిజినెస్ చేసేవాడు. మలేషియా నుంచి ఫారిన్ వస్తువులు దిగుమతి చేసుకునేవారు. ఈ బిజినెస్ ముసుగులో తన ఫ్రెండ్ ఫైజన్ అరుణ్ ముజాహిద్(28), మహ్మద్ ఖాసీం, రసూలుద్దీన్‌తో కలిసి ఇంటర్నేషనల్ కొరియర్స్ ద్వారా స్మగ్లింగ్ చేసేందుకు ప్లాన్ చేశారు. చెన్నైకి చెందిన స్మగ్లర్ రహీంతో కలిసి విదేశాలకు డ్రగ్స్, బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువులను కొరియర్స్ ద్వారా ట్రాన్స్‌పోర్ట్ చేసేవారు. ఇందుకోసం సిటీలోని ఇంటర్నేషనల్ కొరియర్ సర్వీసెస్‌ను ఎంచుకున్నారు. చెన్నైలో సేకరించిన డ్రగ్ మెటీరియల్‌ను ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌కు అక్రమంగా రవాణా చేసేవారు. ఇలా గతేడాది 70 కిలోలకు పైగా డ్రగ్స్ విదేశాలకు చేరవేశారు.

**డిసెంబరులోనే ఇద్దరి అరెస్టు..**

డిసెంబర్‌లో 200 గ్రాముల సూడో ఎఫిడ్రిన్‌ను హైదరాబాద్‌లోని జీపీఆర్, ఇండో ఫైన్ ఎక్స్‌ప్రెస్ ఇంటర్నేషనల్ సర్వీసెస్ ద్వారా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌కు కొరియర్ చేసేందుకు యత్నించారు. డిసెంబర్ 11న మహ్మద్ ఖాసీం, రసూలుద్దీన్‌ను రాచకొండ ఎస్‌వోటీ పోలీసులు అరెస్ట్ చేశారు. 8.5 కిలోల సూడో ఎఫిడ్రిన్ డ్రగ్ స్వాధీనం చేసుకున్నారు. తాజాగా షేక్ ఫరీద్, ఫైజాన్ డ్రగ్స్ పార్సిల్ చేసేందుకు ప్లాన్ చేశారు. చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చారు. చిన్న ప్లాస్టిక్ కవర్స్‌లో 500 గ్రాముల సూడో ఎఫిడ్రిన్ ప్యాక్ చేశారు. ఇంటర్నేషనల్ కొరియర్ సర్వీసెస్ ద్వారా ట్రాన్స్‌పోర్ట్ చేసేందుకు యత్నించారు. సమాచారం అందుకున్న ఎస్‌వోటీ పోలీసులు ఫరీద్, ఫైజాన్‌ను అరెస్ట్ చేశారు. వీరి నుంచి 500 గ్రాముల సూడో ఎఫిడ్రిన్, 80 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు.


నిందితులు ఫరీజ్, ఫైజాన్


వివరాలు వెల్లడిస్తున్న సీపీ డీఎస్ చౌహాన్

- ఇంటర్నేషనల్ కొరియర్ సర్వీసెస్ ద్వారా ట్రాన్స్‌పోర్ట్
- డ్రగ్స్ పార్సిల్ చేస్తున్న ఇద్దరు అరెస్ట్
- 500 గ్రాముల సూడో ఎఫిడ్రిన్, బంగారం స్వాధీనం
- రూ.55 లక్షలు విలువ చేస్తుందని పోలీసుల అంచనా



స్వాధీనం చేసుకున్న డ్రగ్స్



# అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా అరెస్టు

**మల్కాజిగిరి, ముద్ర:** అంతర్జాతీయ నార్కోటిక్స్ పెడ్లింగ్ రాకెట్ ను రాచకొండ పోలీసులు ఛేదించారు. 500 గ్రాముల సూడోపెడ్రిన్ మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు రాచకొండ పోలీసు కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో దీని విలువ రూ. 55 లక్షలు వుంటుందని తెలిపారు. ఎస్ ఓ టీ మల్కాజిగిరి, నాచారం పోలీసులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించి ఇద్దరు విదేశీయులతో పాటు నలుగురు నిందితులు షేక్ ఫరీద్, అహమ్మద్ అలీ, ఫైజాన్, అరుణ్ ముజాహిదీన్ లను అరెస్టు చేశారు. వీరి నుంచి రూ. 2, 500 నగదు, 80 గ్రాముల బంగారం, ఒక పాస్ పోర్టు, 2 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# విదేశాలకు మాదక ద్రవ్యాలు

### ఇద్దరి అరెస్ట్.. 55 లక్షల విలువజేసే డ్రగ్స్ స్వాధీనం

మన్సూరాబాద్, ఫిబ్రవరి 14: విదేశాలకు మాదక ద్రవ్యాలను అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరిని మల్కాజిగిరి ఎస్‌ఓటీ పోలీసుల సహకారంతో నాచారం పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి సుమారు రూ. 55 లక్షల విలువైన 500 గ్రాముల సుడోఇఫెడ్రైన్ (హై సింథటిక్ డ్రగ్) మాదక ద్రవ్యం, 80 గ్రాముల బంగారం, 2 సెల్‌ఫోన్లు, రూ. 2,500 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎల్బీనగర్‌లోని రాచకొండ కమిషనరేట్ సీపీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ డీఎస్ చౌహాన్ కేసు వివరాలను వెల్లడించారు. మహారాష్ట్ర, పుణె సిటీకి చెందిన షేక్ ఫరీద్ మహ్మద్ అలీ (30) వ్యాపారి. అదే ప్రాంతానికి చెందిన ఫైజన్ అరుణ్ ముజాహిద్ అలియాస్ ఫైజల్ (28) స్నేహితులు. షేక్ ఫరీద్ మహ్మద్ అలీ తన సోదరి నివాసముండే చెన్నై నగరానికి తరచూ వస్తుంటాడు. అతడి బావ బషీర్‌అహ్మద్ ఫారన్ గూడ్స్ బిజినెస్ చేస్తుంటాడు. బావ సహాయంతో మలేషియా నుంచి ఎలక్ట్రానిక్ వస్తువులు తెప్పించుకుని చెన్నైలో విక్రయిస్తుంటాడు. షేక్ ఫరీద్ మహ్మద్ అలీ తన స్నేహితుడైన ఫైజల్‌ను బావ బషీర్ అహ్మద్‌కు పరిచయం చేశాడు. చెన్నైలో డ్రగ్స్ వ్యాపారం చేసే రసూల్‌దీన్‌ను షేక్‌ఫరీద్ మహ్మద్, ఫైజల్‌కు బషీర్‌అహ్మద్ పరిచయం చేశాడు. షేక్‌ఫరీద్ మహ్మద్, ఫైజల్, రసూల్ దీన్‌తో పాటు మహ్మద్ ఖాసీం అనే వ్యక్తితో కలిసి నలుగురు మాదక ద్రవ్యాల అక్రమ రవాణా చేయడం మొదలు పెట్టారు.



కేసు వివరాలను వెల్లడిస్తున్న సీపీ డీఎస్ చౌహాన్

**విదేశాలకు డ్రగ్స్..**

నిందితులు పలుమార్లు పుణె నుంచి హైదరాబాద్‌కు వచ్చి ఇంటర్నేషనల్ కొరియర్ సర్వీస్ ద్వారా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌కు డ్రగ్స్ సరఫరా చేశారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కేసులో గత డిసెంబర్‌లో రసూల్‌దీన్, మహ్మద్ ఖాసీంను నాచారం పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల విచారణలో షేక్‌ఫరీద్ మహ్మద్, ఫైజల్ పాత్ర కూడా ఉన్నట్లు తేలింది. చెన్నై నుంచి మాదక ద్రవ్యాలను నగరానికి తీసుకొచ్చి ఇంటర్నేషనల్ కొరియర్ ఏజెన్సీ ద్వారా పార్సిల్స్‌ను పంపుతుండగా.. షేక్‌ఫరీద్ మహ్మద్, ఫైజల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. సుడో ఇఫెడ్రైన్ (హై సింథటిక్ డ్రగ్) డ్రగ్‌లో కెమికల్స్ కలిపి ఎండీఎంఏగా.. మరో డ్రగ్‌గా మార్చి కిలోను రూ.8 నుంచి 10 కోట్ల వరకు విదేశాలకు సరఫరా చేస్తుంటారని పోలీసుల విచారణలో తేలింది. నిందితులు బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువులను కూడా స్మగ్లింగ్ చేస్తుంటారు. సమావేశంలో మల్కాజిగిరి ఎస్‌ఓటీ డీసీపీ ఆర్.గిరిధర్, నాచారం ఇన్‌స్పెక్టర్ టి.కిరణ్ కుమార్, ఎస్‌ఓటీ ఇన్‌స్పెక్టర్ ఎ.రాములు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాదకద్రవ్యాల పెడ్లింగ్ రాకెట్ గుట్టు రట్టు

**రాచకొండ ఎస్ ఓ టి పోలీసులు**



**టైమ్స్ ఆఫ్ వార్త - హయత్ నగర్ ప్రతినిధి:**

అంతర్జాతీయ కొరియర్ ఏజెన్సీ ద్వారా పార్సిల్ చేసి హైదరాబాదు నుండి ఆస్ట్రేలియా న్యూజిలాండ్ దేశాలకు అక్రమంగా మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్న ముఠాను రాచకొండ ఎస్ఓటీ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఎల్బీనగర్ లోని సిపి క్యాంప్ ఆఫీసులో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి పూర్తి వివరాలను వెల్లడించారు రాచకొండ సిపి డిఎస్ చౌహాన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూనే కు చెందిన షేక్ ఫరీద్ మహమ్మద్ అలీ బావ చెన్నైలో నివసిస్తూ వ్యాపారం చేసేవాడని ఈ క్రమంలో మలేషియా నుండి ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకురావడానికి క్రమం తప్పకుండా తన బావతో కలిసి వచ్చేవాడన్నారు. మహమ్మద్ అలీ స్నేహితులైన ఫైజల్ తో కలసి చెన్నైకి చెందిన రసూల్దిన్ పరిచయమయ్యాడు. ఈ క్రమంలో వారిద్దరిని రసూల్దిన్ డ్రగ్స్ వ్యాపారం లోకి తీసుకురావడం జరిగింది. ఫరీద్ మరియు ఫైజల్ అంతర్జాతీయ కొరియర్ సర్వీస్ ద్వారా ఆస్ట్రేలియా న్యూజిలాండ్ దేశాలకు మాదకద్రవ్యాలను సరఫరా చేసేవారు. స్వాధీనం చేసుకున్న 500 గ్రాముల డ్రగ్స్ విలువ 50 లక్షల రూపాయలు ఉంటుందన్నారు. తక్కువ వ్యవధిలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని దురాశతో మాదకద్రవ్యాల వ్యాపారాల్లో అడుగు పెట్టారని ఆయన తెలిపారు. కేసు దర్యాప్తులో ఉందని విచారణ చేపట్టి ఈ డ్రగ్స్ ముఠా వెనుక ఎవరెవరు ఉన్నారో విచారణలో తేలుతుందన్నారు. సింథటిక్ డ్రగ్స్ చాలా ప్రమాదకరమైనదని ఒక్కసారి దీన్ని తీసుకుంటే మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతారని తెలిపారు. చెన్నైకి చెందిన డ్రగ్స్ వ్యాపారి రహీం నుండి సూడో పేడ్రిన్ కొనుగోలు చేసి 200 గ్రాములు చొప్పున ప్లాస్టిక్ కవర్లో వేసి బట్టలతోపాటు గుడ్డ పెట్టిలోని పొరల్లో దాచి కొరియర్ పార్సిల్ ఏజెన్సీలైన జి వి ఆర్ ఇంటర్నేషనల్ కొరియర్ సర్వీస్, హైదరాబాద్ ఇండో ఫైన్ ఎక్స్ ప్రెస్ సర్వీస్ ద్వారా ఆస్ట్రేలియా న్యూజిలాండ్ దేశాలకు సరఫరా చేసేవారని వివిధ వస్తువులలో నిషేధిత మత్తుపదార్థాలను దాచి సరఫరా చేసేవారని 2022 సంవత్సరంలో ఆస్ట్రేలియన్ న్యూజిలాండ్ దేశాలకు సుమారు 70 కిలోల సూడో పేదరిన్ ను సరఫరా చేసినట్లు తమ విచారణలో నిందితులు అంగీకరించారన్నారు. మంగళవారం ఉదయం నిందితులు షేక్ ఫరీద్ ఫైజాన్ ఫైజాల్ హైదరాబాదుకు రావడం జరిగిందని అదే డ్రగ్ నీ రహీం అందించిన చిరునామాకు పంపించాలని పథకంలో ఉండగా రాచకొండ ఎస్ఓటీ పోలీసులు నాచారం పోలీసులు వలపన్ని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వారి వద్ద లభించిన బ్యాగులో తెల్లటి పొడి వంటి పదార్థాలు ఉన్నాయని సుమారు 500 గ్రాముల బరువు గల పౌడర్ 80 గ్రాముల బరువున్న బంగారం పూణే హైదరాబాద్ ప్రాంతాలకు విక్రయించేందుకు హైదరాబాదు వచ్చినట్లు తమ విచారణలో తేలిందన్నారు. నిందితుల నుండి పాస్ పోర్టు, రెండు మొబైల్ ఫోన్లు, మొత్తం 55 లక్షల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నిషేధిత మత్తు పదార్థాల రవాణా పాల్పడుతున్న ముఠాలపట్ల ఉపేక్షించే ప్రసక్తి లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిపి డి ఎస్ చౌహాన్ హెచ్చరించారు. మత్తు పదార్థాల సరఫరా ముఠా గుట్టును రట్టు చేసిన పోలీసులను సిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎస్ఓటీ డిసిపి గిరిధర్, నాచారం సీఐ టీ కిరణ్ కుమార్, ఎస్ ఓ టి ఇన్స్పెక్టర్ రాములు, వాసుదేవ్, జీ రఘు, రాముడు, డి శ్రీను, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.